# అంతర్రాష్ట్ర మహిళా ముఠా అరెస్ట్

**9 తులాల బంగారు ఆభరణాలు, లక్ష నగదు స్వాధీనం..**

**ముగ్గురు అరెస్టు.. పరారీలో మరో ఇద్దరు**

సైదాబాద్, ఏప్రిల్ 5 : ఆర్టీసీ బస్సుల్లో వృద్ధుల దృష్టి మరల్చి బంగారు ఆభరణాలను తస్కరించే అంతర్రాష్ట్ర మహిళా ముఠా సభ్యులను మాదన్నపేట పోలీసులు అరెస్టు చేశారు. నాలుగు పోలీస్ స్టేషన్ల పరిధిలో చేసిన పలు నేరాలతో వీరికి సంబంధం ఉన్నదని తెలిపిన పోలీసులు వారి వద్ద నుంచి తొమ్మిది తులాల బంగారు ఆభరణాలు, లక్ష రూపాయల నగదు స్వాధీనం చేసుకున్నారు. మాదన్నపేట ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ వివరాల ప్రకారం.. తమిళనాడు రాష్ట్రం కృష్ణగిరికి చెందిన మున్నియండి రమ్య (27), తిరువూరుకు చెందిన భువనేశ్వర్ మీనా (30), ఇలప్పయార్‌కు చెందిన మూతి మారి(30), అంజలి, పార్వతిలు ఒక ముఠాగా ఏర్పడి సరూర్ నగర్, కంచన్‌బాగ్, మాదన్నపేట, బేగంపేట పోలీస్ స్టేషన్ల పరిధిలో పలు నేరాలకు పాల్పడ్డారు. మీర్ పేట ఆర్ఎన్ నగర్ ద్వారకామాయీ కాలనీలో నివసించే సుబ్బలక్ష్మమ్మ (74) మార్చి 25న ఎస్బీఐ బ్యాంకులో డబ్బులు తీసుకోవడానికి కంచన్‌బాగ్‌కు . బ్యాంకులో 10 వేల రూపాయలను తీసుకొని ఇంటికి వెళ్లేందుకు పిసల్‌బండలో బస్ కోసం ఎదురుచూస్తుండగా ఈ మహిళ ముఠా సభ్యులు వృద్ధురాలు వద్దకు వచ్చారు. ఆమెతో మాటలు కలిపి వివరాలన్నీ ఆరా తీసి అప్పుడే వచ్చిన కోఠి వెళ్లే బస్సు ఎక్కించారు. ముఠా సభ్యులు సైతం అదే బస్సు ఎక్కుతున్నట్లు నటించి సుబ్బలక్ష్మమ్మను మాటల్లో దింపి మెడలో ఉన్న రెండున్నర తులాల బంగారు గొలుసు లాక్కొని బస్సు దిగి వెళ్లిపోయారు. మాదన్నపేటలో వృద్ధురాలు బస్సు దిగిన తర్వాత మెడలో బంగారు గొలుసు కనిపించక పోవటంతో మాదన్న పేట పోలీసులకు ఫిర్యాదు చేసింది. తనతోపాటు మూతులకు గుడ్డలు కట్టుకుని ఎక్కిన మహిళలపై అనుమానం ఉందని ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేసుకున్న పోలీసులు సీసీ కెమెరాల సాయంతో గాలించి ముగ్గురు నిందుతులను శనివారం అరెస్ట్ చేశారు. 9 తులాల బంగారు ఆభరణాలు, లక్ష రూపాయలు నగదు స్వాధీనం చేసున్నారు. ముఠాలోని మరో ఇద్దరు మహిళలు పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

# కూతురిపై లైంగిక దాడి..తండ్రికి జీవితఖైదు

**50వేల జరిమానా విధించిన పాక్సో కోర్టు**

నాంపల్లి క్రిమినల్ కోర్టులు, ఏప్రిల్ 5 (నమస్తే తెలంగాణ): కూతురిపై ఓ కసాయి తండ్రి లైంగిక దాడికి పాల్పడిన కేసులో జీవితఖైదు శిక్ష విధిస్తూ నాంపల్లిలోని ప్రత్యేక పోక్సో కోర్టు జడ్జి టి.అనిత సంచలన తీర్పు వెల్లడించారు. మైనర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కాంచన్‌బాగ్ పోలీసు స్టేషన్ విచారణాధికారి వి.ఆనంద్ కేసు నమోదు చేసి వాంగ్మూలాల్ని నమోదు చేశారు. సాక్ష్యాధారాల్ని సేకరించి 2023లో చార్జ్‌షీట్‌ను కోర్టుకు సమర్పించారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ రామ్‌రెడ్డి కథనం ప్రకారం మొదటి భార్యకు విడాకులిచ్చిన అనంతరం కూతురుపై శారీరకంగా లైంగిక దాడికి పాల్పడినట్టు బాధితురాలు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ కేసులో ఉన్న రెండో, మూడో ముద్దాయిలపై కేసును కొట్టివేస్తూ తీర్పు ప్రకటించారు. కూతురిపై జరిగిన లైంగిక దాడితో బాలిక గర్భం దాల్చినట్టు వైద్య పరీక్షలో తేలిందని, ఫోరెన్సిక్ రిపోర్టులను సైతం కోర్టుకు సమర్పించారు. అదేవిధంగా తన సోదరిపై కూడా లైంగిక దాడికి పాల్పడినట్టు పేర్కొంది. గర్భం దాల్చకుండా గర్భ నిరోధక మాత్రలిచ్చేవాడని, అయినప్పటికీ గర్భం దాల్చినట్టు వైద్య పరీక్షలో బయట పడడంతో అబార్షన్ కూడా చేయించాడని ఫిర్యాదులో వివరించారు. పూర్తి స్థాయి విచారణ చేపట్టిన కోర్టు నిందితుడు నేరం చేసినట్టు రుజువు కావడంతో శిక్షను ఖరారు చేసింది. రూ.50 వేల జరిమానా చెల్లించని పక్షంలో అదనంగా జైలుశిక్ష అనుభవించాల్సి ఉంటుందని ఉత్తర్వులో పేర్కొంది.

# బీమా లేని వాహనాలే ఎక్కువ

- 82 లక్షల వాహనాల్లో రెన్యువల్ కానివి 47 శాతం
- ఇన్సూరెన్స్ రెన్యువల్ చేయని వాహనాలపై ఆర్టీఏ దృష్టి
- హైదరాబాద్‌లోనే అధిక వాహనాలున్నట్టు తేల్చిన అధికారులు
- ప్రత్యేక డ్రైవ్‌లతో వాహనదారులపై కేసు నమోదు
- 2 వేల జరిమానాతో పాటు జైలు శిక్ష పడే అవకాశం
- వాహనాల ఇన్సూరెన్స్ రెన్యువల్ చేయించుకోవాలని ఆర్టీఏ సూచన



సిటీబ్యూరో, ఏప్రిల్ 5 (నమస్తే తెలంగాణ): అనుకోకుండా జరిగే ప్రమాదాల్లో అదృష్టం బాగుంటే ఏం కాకపోవచ్చు. కానీ ఏదైనా జరగరానిది జరిగితే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుంది. అందుకే వాహనం నడిపేటప్పుడు రోడ్డు నిబంధనలు పాటించడం ఎంత ముఖ్యమో.. ఆ వాహనానికి బీమా చేయించడం కూడా అంతే ముఖ్యం. ప్రమాద సమయంలో ఇటు వాహనానికి అటు వ్యక్తికి కొంత ధైర్యాన్నిచ్చేది బీమా. అయితే గ్రేటర్‌లో వాహనదారులు తమ బండ్లకు ఇన్సూరెన్స్ రెన్యువల్ చేయించడం లేదని రవాణా శాఖ అధికారులు చెబుతున్నారు. కొత్తగా వాహనం కొనుగోలు చేసే సమయంలో మినహా.. ఆ తర్వాత బీమా రెన్యువల్‌కు ఆసక్తి చూపడం లేదు. ఈ నిర్లక్ష్యమే ప్రాణాల మీదకు తెస్తున్నదని అధికారులు హెచ్చరిస్తున్నారు. ఇన్సూరెన్స్‌ను భారంగా భావించకుండా రెన్యువల్ చేయించుకోవాలని సూచిస్తున్నారు. అందులో భాగంగా గ్రేటర్‌లో వాహనాల ఇన్సూరెన్స్ రెన్యువల్‌పై రవాణా శాఖ అధికారులు దృష్టి సారించారు.

## హైదరాబాద్‌లోనే అధికం..!

వాహనాల రిజిస్ట్రేషన్లలో హైదరాబాద్ ముందు వరుసలో నిలుస్తుంది. హైదరాబాద్ పరిధిలో ఖైరతాబాద్, మెహిదీపట్నం, బండ్లగూడ, మూసారంబాగ్, తిరుమలగిరి ఆర్టీఏ కార్యాలయాలు ఉండగా... గ్రేటర్ పరిధిలోకి వచ్చే రంగారెడ్డిలో కొండాపూర్, అత్తాపూర్ కార్యాలయాలు ఉన్నాయి. మేడ్చల్-మల్కాజిగిరి పరిధిలో ఉప్పల్, కూకట్‌పల్లి ఆర్టీఏ కార్యాలయాలు ఉన్నాయి. ఈ క్రమంలో హైదరాబాద్ పరిధిలో ఇప్పటి వరకు 40.66 లక్షల అన్ని రకాల వాహనాలు ఉండగా... రంగారెడ్డి పరిధిలో 20.39 లక్షలు, మేడ్చల్-మల్కాజిగిరి పరిధిలో 21.40 లక్షల వరకు ఉన్నట్లుగా రవాణా శాఖ రికార్డులు చెబుతున్నాయి. దీంతో ప్రస్తుతం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో దాదాపు 82,45,304 వాహనాలు ఉన్నాయి. ఇందులో ద్విచక్ర వాహనాలు 58,71539 వాహనాలు ఉండగా కార్లు ఆ తర్వాతి స్థానంలో ఉన్నాయి. కాగా, రెన్యూవల్ కానీ వాహనాలు అధికంగా హైదరాబాద్‌లోనే ఉన్నాయి. గ్రేటర్‌లో మొత్తం 82,45,304 వాహనాలు ఉండగా ఇందులో 47 శాతం వాహనాలు ఇన్సూరెన్స్ లేకుండానే నడుస్తున్నట్టు అధికారులు లెక్కలు తీశారు. అంటే సుమారు 38,75292 వాహనాలు ఇన్సూరెన్స్ రెన్యువల్ చేయించకుండానే నిర్లక్ష్యంగా రాకపోకలు సాగిస్తున్నట్టు తెలిసింది. ఈ క్రమంలో అధికారులు ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు.

**గ్రేటర్‌లో వాహనాల సంఖ్య ఇలా**

| | |
|---|---|
| హైదరాబాద్ జిల్లా | 40,66100 |
| రంగారెడ్డి జిల్లా | 20,39,177 |
| మేడ్చల్ జిల్లా | 21,40027 |
| మొత్తం వాహనాల సంఖ్య | 82,45,304 |
| ఇన్సూరెన్స్ చేయించుకోవాల్సినవి | 38,75292 |

## ప్రేమను నిరాకరించిందని ఆత్మహత్య

కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 5: ప్రేమ విషయంలో ప్రియురాలు నిరాకరించడంతో ప్రియుడు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నల్గొండ జిల్లా గురుమూర్తి గ్రామానికి చెందిన మహేశ్వరం నాగరాజు (22) కొంతకాలం కిందట నగరానికి వలస వచ్చి జీడిమెట్ల బ్యాంకు కాలనీలో తన స్నేహితులతో కలిసి క్యాబ్ డ్రైవర్ గా పనిచేస్తున్నాడు. కాగా ఓ అమ్మాయితో ప్రేమలో ఉండటంతో చివరకు అమ్మాయి తన ప్రేమను నిరాకరించింది. దీంతో మనస్తాపన గురైన నాగరాజు శనివారం రాత్రి ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానికులు గమనించి ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతుడి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పెండ్లికి నిరాకరించిందని వేధింపులు

బంజారా హిల్స్, ఏప్రిల్ 5: తనతో పెళ్లికి నిరాకరించిందన్న కక్షతో వైద్యురాలిని వెంటపడి వేధిస్తున్న వ్యక్తిపై బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో క్రిమినల్ కేసు నమోదయింది. వివరాల్లోకి వెళ్తే.. సికింద్రాబాద్ ప్రాంతానికి చెందిన యువతి (26) ఎంబీబీఎస్ పూర్తి చేసి బంజారాహిల్స్ రోడ్ నంబర్.12 లోని ఓ కార్పొరేట్ ఆసుపత్రిలో డాక్టరుగా పని చేస్తున్నది. తన స్నేహితురాలి సోదరుడితో పరిచయం పెంచుకున్నది. ఈ క్రమంలో తన సోదరుడిని పెళ్లి చేసుకోవాలని స్నేహితురాలు కోరగా.. కుటుంబ సభ్యులకు విషయం చెప్పగా వారు సిద్ధికి గురించి వాకబు చేశారు. అతడికి చెడు అలవాట్లు ఉన్నాయని, కొంతమంది మహిళలతో సంబంధాలు ఉన్నాయని, చదువు కూడా మధ్యలోనే వదిలేశాడని తేలింది. దీంతో పెళ్లి సంబంధం ఇష్టం లేదని తిరస్కరించారు. కాగా ఏడాది నుంచి యువతి వెంటపడి వేధిస్తుండడంతో పాటు ఆమె ఫోన్ లాక్కుని ఫోటోలు వీడియోలు మార్ఫింగ్ చేసి బ్లాక్ మెయిల్ చేయడం ప్రారంభించాడు. తనను పెళ్లి చేసుకోకపోతే వాటిని తెలిసిన వారికి పంపిస్తా అంటూ బెదిరింపులకు గురిచేస్తున్నాడు. ఈ క్రమంలో ఆమె పనిచేస్తున్న ఆస్పత్రికి వెళ్లి దాడి చేయగా శనివారం బాధిత వైద్యురాలు బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# 860 సీసీ కెమెరాలు ప్రారంభం



సిటీబ్యూరో, ఏప్రిల్ 5 (నమస్తే తెలంగాణ): సమాజానికి భద్రత కల్పించడంతోపాటు నేర నివారణ, నేర పరిశోధనలో సీసీ కెమెరాల కీలక పాత్ర పోషిస్తున్నట్లు రాచకొండ పోలీసు కమిషనర్ సుధీర్‌బాబు అన్నారు. శనివారం కమిషనరేట్ పరిధిలోని ఎల్బీనగర్ జోన్ పరిధిలోని పలు కాలనీలు, గ్రామాలు, దేవాలయాల వద్ద ఏర్పాటు చేసిన 860 సీసీ కెమెరాలను సీపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా సీపీ సుధీర్‌బాబు మాట్లాడుతూ రూ.79.32లక్షల వ్యయంతో ఎల్బీనగర్ జోన్ పరిధిలోని 14కాలనీలు, 14గ్రామాలలో 380సీసీ కెమెరాలను ఏర్పాటు చేశామని, మిగిలిన మరో 480సీసీ కెమెరాలను స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా 119 సమస్యాత్మకమైన దేవాలయాల్లో ఏర్పాటు చేశామన్నారు. ఈ సీసీటీవీ కెమెరాల ఏర్పాటుకు గ్రామ పెద్దలు ముందుకు రావాలని సీపీ విజ్ఞప్తి చేశారు. ఇప్పటివరకు సీసీకెమెరాల ఏర్పాటులో ముందుకు వచ్చిన కాలనీల పెద్దలను ఈ సందర్భంగా సీపీ ఘనంగా సన్మానించి, అభినందించారు. ఈ కార్యక్రమంలో క్రైమ్ డీసీపీ వి.అరవింద్ బాబు, ఎస్బీ డీసీపీ నర్సింహారెడ్డి, ట్రాఫిక్ డీసీపీ వి.శ్రీనివాసులు, ఐటీసెల్ ఏసీపీ జె.నరేందర్ గౌడ్, ఎల్బీనగర్ ఏసీపీ కృష్ణయ్య, వనస్థలిపురం ఏసీపీ కాసిరెడ్డితో పాటు పలువురు ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

# నగరంలో డ్రగ్స్ దందా.. ఇద్దరి అరెస్ట్



సిటీబ్యూరో, ఏప్రిల్ 5 (నమస్తే తెలంగాణ): ముంబాయి కేంద్రంగా నగరంలో డ్రగ్స్ దందా నడుపుతున్న ఇద్దరు నేరగాళ్లను ఆబ్కారీ ఎస్టీఎఫ్ పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల వద్ద నుంచి రూ.2.75లక్షల విలువ చేసే 21గ్రాముల ఓజీ కుష్, 32.5 గ్రాముల చెరస్, 56 గ్రాముల ఎల్.ఎస్.డి బ్లాస్టలతో పాటు లక్ష రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నారు. ఎస్టీఎఫ్ ఈఎస్ అంజిరెడ్డి కథనం ప్రకారం...బేగంపేట ప్రాంతానికి చెందిన తేజస్ కట్ట(29) అమెరికా పౌరసత్వం కలిగి ఉన్నాడు. భారత్‌కు వచ్చి కొంతకాలం ముంబాయిలో ఉంటూ అక్కడే ఉద్యోగం చేశాడు. ఈ క్రమంలో తేజస్‌కు పలువురు డ్రగ్స్ వ్యాపారులతో పరిచయం ఏర్పడింది. ఈ క్రమంలో తొలుత డ్రగ్స్‌కు బానిసగా మారిన నిందితుడు ఆ తరువాత డబ్బుకోసం డ్రగ్స్ వ్యాపారాన్ని ప్రారంభించాడు. ఈ క్రమంలో నగరానికి వచ్చిన తేజస్ కట్ట బేగంపేటలో నివాసముంటున్న రీగాక్స్ అనే కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. ఈ క్రమంలో నగరానికి చెందిన సోహెల్ అహ్మద్(29)తో అతడికి పరిచయం ఏర్పడింది. ఇద్దరూ కలిసి డ్రగ్స్ తీసుకోవడమే కాకుండా డ్రగ్స్ వ్యాపారం చేయాలని నిర్ణయించుకున్నారు. ప్రతి15 రోజులకు ఒకసారి, ఇద్దరు కలిసి ముంబైకి వెళ్లి చెరస్, ఎల్ఎస్‌డి బ్లాస్ట్, ఓజీ కుష్ ను తీసుకొచ్చి సన్‌సిటీలో అమ్మకాలు సాగిస్తున్నారు. ఈ మేరకు సమాచారం అందుకున్న ఎస్టీఫ్ పోలీసులు శనివారం నిందితులిద్దరిని పట్టుకుని అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి 2.75 లక్షల విలువ చేసే 21 గ్రాములు ఓజీ కుష్, 32.5 గ్రాములు చెరస్, 56 గ్రాముల ఎల్ఎస్‌డీ బ్లాస్టలతో పాటు లక్ష రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నారు. తదుపరి విచారణ నిమిత్తం కేసును శంషాబాద్ ఎక్సైజ్ పోలీసులకు అప్పగించారు. ఈ సందర్భంగా డ్రగ్స్ పట్టుకున్న సిబ్బందిని ఆబ్కారీ ఈడీ కమలాసన్‌రెడ్డి అభినందించారు.

# బోల్తా కొట్టిన టవేరా
## పలువురికి గాయాలు

చేవెళ్ల రూరల్, ఏప్రిల్ 5 : రోడ్డు టర్నింగ్ పాయింట్ వద్ద డ్రైవర్ సడెన్ బ్రేక్ వేయడంతో టవేరా వాహనం అదుపుతప్పి బోల్తా పడిన ఘటన శంకర్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది. సీఐ శ్రీనివాస్‌గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. శంకర్‌పల్లి పట్టణ కేంద్రంలో ఏకలవ్య గ్రామీణ వికాస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రకృతి, సేంద్రియ రైతు సమ్మేళనం కార్యక్రమానికి శనివారం తాండూరు నుంచి వస్తున్న రైతుల వాహనం శంకర్‌పల్లి మండల పరిధి ఏర్వేర్తి గ్రామ సమీపంలో రోడ్డు టర్నింగ్ పాయింట్ వద్ద డ్రైవర్ సడెన్ బ్రేక్ వేయడంతో అదుపు తప్పి బోల్తాపడింది. ఈ ప్రమాదంలో డ్రైవర్‌తో సహా 8 మందికి గాయాలు అయ్యాయి. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు.

# చెరువులో పడి వృద్ధుడు మృతి

మేడ్చల్, ఏప్రిల్ 5 : చెరువులో పడి గుర్తు తెలియని వృద్ధుడు మృతి చెందిన ఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధి సుతారిగూడ చెరువు వద్ద శనివారం విధులు నిర్వహిస్తున్న పారిశుధ్య కార్మికులకు వృద్ధుడి మృతదేహం నీటిపై తేలియాడుతూ కన్పించింది. వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వగా ఘటనా స్థలికి చేరుకొని, మృతదేహాన్ని వెలికితీశారు. ప్రమాదవశాత్తు నీటిలో పడి మరణించి ఉండవచ్చని భావిస్తున్నారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

# రౌడీషీటర్లపై బహిష్కరణ వేటు

సిటీబ్యూరో, ఏప్రిల్ 5 (నమస్తే తెలంగాణ): రాచకొండ కమిషనరేట్ పరిధిలోని ఇద్దరు రౌడీషీటర్లను నగర బహిష్కరణ చేస్తూ పోలీసు కమిషనర్ సుధీర్‌బాబు ఆదేశాలు జారీచేశారు. నగరానికి చెందిన రాజేష్ అలియాస్ మెంటల్ రాజేష్(33), మీర్‌పేట ప్రాంతానికి చెందిన సురేందర్ అలియాస్ సూరి అలియాస్ మోహీన్‌పై ఇప్పటికే రౌడీషీట్లు నమోదు కాగా.. తరచూ నేరాలకు పాల్పడుతూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేయడమే కాకుండా శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తున్నారని వీరిని నగర బహిష్కరణ చేస్తూ సీపీ సుధీర్‌బాబు ఆదేశాలు జారీచేశారు. వీరు నగరానికి వస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని నగరవాసులకు సీపీ విజ్ఞప్తి చేశారు.

# ఆర్థిక ఇబ్బందులు.. కాంట్రాక్టర్ మృతి

కుత్బుల్లాపూర్, ఏప్రిల్5: ఆర్థిక ఇబ్బందులతో ప్లంబింగ్ కాంట్రాక్టర్ ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం వెలుగులోకి వచ్చింది. పోలీసుల వివరాలు ప్రకారం.. ఒడిశా రాష్ట్రం బేతాల్పూర్‌కు చెందిన ఇంద్ర దుయ్య (26) నగరానికి వలస వచ్చి సుభాష్‌నగర్‌లో తన స్నేహితులతో కలిసి ఉంటూ ప్లంబింగ్ కాంట్రాక్టర్‌గా పని చేసుకుంటున్నాడు. అయితే ఇంద్రదుయ్య తన సోదరుడికి ఫోన్ చేసి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నానని బతకడం కష్టమవుతున్నందున చనిపోవాలని నిర్ణయించుకున్నానని చెప్పి ఫోన్ స్విచ్ ఆఫ్ చేసుకున్నాడు. శనివారం గదిలో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఇంటి ఓనర్ ఈ విషయం గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని గాంధీకి తరలించారు.

# లైంగిక దాడి.. ఒకరి అరెస్ట్

మల్కాజిగిరి, ఏప్రిల్ 5: మైనర్‌పై లైంగిక దాడి చేసిన ఒకరిని అరెస్టు చేసిన ఘటన మల్కాజిగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ కథనం ప్రకారం... గురువారం రాత్రి రాత్రి సుమారు 9 గంటల కు పదకొండు సంవత్సరాల వయసు గల కూతురుపై ఇంట్లో ఉంటున్న ఓ వ్యక్తి లైంగిక దాడి చేసినట్లు తల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

# గంజాయి పట్టివేత..



సిటీబ్యూరో, ఏప్రిల్ 5 (నమస్తే తెలంగాణ): గంజాయి తరలిస్తున్న ఆటోను గాంధీ వైద్యశాల మెట్రో స్టేషన్ వద్ద పట్టుకుని, అందులో ఉన్న 1.200కిలోల గంజాయిని సీజ్ చేశారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ చంద్రశేఖర్ గౌడ్ కథనం మేరకు.. ఎండీ సమీర్, కుశాల్ శనివారం ఆటోలో గంజాయి తరలిస్తున్నారు. ఈ మేరకు సమాచారం అందుకున్న ఎన్‌ఫోర్స్‌మెంట్ పోలీసులు గాంధీ మెట్రో స్టేషన్ వద్ద వారిని పట్టుకుని అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి 1,200 కేజీల గంజాయితో పాటు రెండు సెల్‌ఫోన్‌లు, ఆటోను సీజ్ చేశారు. తదుపరి విచారణ నిమిత్తం కేసును ముషీరాబాద్ ఎక్సైజ్ పోలీసులకు అప్పగించారు.

# రిజిస్ట్రేషన్ తిరస్కరణ సబబే

**జనచైతన్య పిటిషన్ డిస్మిస్ చేసిన హైకోర్టు**

హైదరాబాద్, ఏప్రిల్ 5, (నమస్తే తెలంగాణ): రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం మణికొండ జాగీరు గ్రామంలో సర్వే నం.250లో జనచైతన్య హౌసింగ్ ప్రైవేట్ లిమిటెడ్ కు సంబంధించిన మూడు ప్లాట్ల రిజిస్ట్రేషన్లను సబ్ రిజిస్టర్ తిరస్కరించడానికి హైకోర్టు సమర్థించింది. అది నిషేధిత జాబితాలో ఉన్నందున రిజిస్ట్రేషన్ తిరస్కరణ సబబేనని పేర్కొన్నది. శేరిలింగంపల్లి సబ్‌రిజిస్ట్రార్ మూడు సేల్ డీడ్లను రిజిస్ట్రేషన్లు చేసేందుకు నిరాకరించడాన్ని జనచైతన్య హౌసింగ్ ప్రైవేట్ లిమిటెడ్ హైకోర్టులో సవాల్ చేసింది. దీనిపై జస్టిస్ ఎన్.వి.శ్రవణ్ కుమార్ విచారణ చేపట్టారు. పిటిషనర్ తరపు సీనియర్ న్యాయవాది వేదుల వెంకటరమణ వాదనలు వినిపిస్తూ 2004లో వక్ఫ్ బోర్డు సీఈఓ లేఖ ఆధారంగా సర్వే నం 250లోని భూములను నిషేధిత జాబితాల్లో ఉంచారన్నారు. మణికొండ 1654 ఎకరాలకు సంబంధించిన వివాదంలో ఇవి వక్ఫ్ బోర్డుకు చెందవని అన్నారు. ప్రభుత్వానివేనని సుప్రీం కోర్టు తీర్పు చెప్పిందన్నారు. తమవి కాని భూములు గురించి వక్ఫ్ బోర్డు లేఖ రాస్తే దాని ఆధారంగా సబ్ రిజిస్టర్ తమ సేల్ డీడ్లను రిజిస్ట్రేషన్ చేయకపోవడం అన్యాయం అన్నారు. 2013లో జీహెచ్ఎంసీ ఎల్ఆర్ఎస్ కింద క్రమబద్ధీకరిస్తూ ఉత్తర్వులు ఇచ్చిందన్నారు. దీనిపై ప్రభుత్వ న్యాయవాది వాదనలు వినిపిస్తూ, సుప్రీం కోర్టు ఉత్తర్వులు ఆధారంగా హక్కులు పొందడానికి ప్రయత్నించరాదన్నారు. వాదనలను విన్న న్యాయమూర్తి సుప్రీం కోర్టు ఆ భూములు ప్రభుత్వానికి చెందినవని పేర్కొందని, వక్ఫ్ బోర్డుకు హక్కులు లేవన్న కారణంగా ఇక్కడ పిటిషనర్ హక్కులు కోరజాలరన్నారు. జనచైతన్య పిటిషన్ను కొట్టేస్తున్నట్టు ప్రకటించారు.

# శోభాయాత్రకు భారీ బందోబస్తు

సిటీబ్యూరో, ఏప్రిల్ 5(నమస్తే తెలంగాణ): శ్రీరామనవమిని పురస్కరించుకుని ఆదివారం హైదరాబాద్‌లో జరిగే శోభాయాత్రకు హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ పోలీసులు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేశారు. సుమారు 20వేల మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేసినట్లు పోలీసు అధికారులు తెలిపారు. యాత్రలో షీటీమ్స్, సీసీఎస్, టాస్క్‌ఫోర్స్ సిబ్బందితో నిఘా ఏర్పాటు చేశామని వారు పేర్కొన్నారు. శోభాయాత్రను డ్రోన్‌లు, సీసీ కెమెరాలతో కమాండ్ కంట్రోల్‌రూమ్ నుంచి ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తామని సీపీ సీవీ ఆనంద్ తెలిపారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతిభద్రతలు పరిరక్షిస్తూ శోభాయాత్ర ప్రశాంతంగా జరిగేలా చూస్తామని, ఇందుకు ప్రజలందరూ సహకరించాలని ఆయన కోరారు. కోఠి వరకు శోభాయాత్ర చేరిన తర్వాత పబ్లిక్ మీటింగ్ పూర్తి చేసుకోవాలని, ఎక్కడా రెచ్చగొట్టే ప్రసంగాలు చేయకూడదని పోలీసులు పేర్కొన్నారు.


## నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**PEST CONTROL**

★చెదలు, బొద్దింకలు నివారణ: న్యూ కన్‌స్ట్రక్షన్ ట్రీట్‌మెంట్ 10 సంవత్సరాల గ్యారంటీ మరియు శానిటైజర్ స్ప్రే కొరకు సంప్ర: 9392468282, 8333030227. NT-330722

**GOLD FINANCE**

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-329239

★మీ బంగారం మణప్పురం, ముత్తూట్, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. 9160077916, స్పాట్ క్యాష్. NT-330718

**OLD AGE HOME**

★వృద్ధులు, NRI's విలాసవంతమైన గదులు, లిఫ్ట్, మేడిపల్లి. దీర్ఘకాలిక మంచాన ఉన్న వారికి 24/7 మెడికల్ సర్వీసెస్, ఉప్పల్ & ECIL - కీసర రోడ్, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతితో. సంప్ర: 7981467036, 9391039990, 9949520296. NT-329871

**TOURS & TRAVELS**

★మహాదేవ టూర్స్: కాశీ యాత్ర: 2 జూన్, 10 క్లే, Ac స్లీపర్ బస్ రూ. 20,000/-; రామేశ్వరం యాత్ర: 16 జూన్, 20 క్లే, 13 రో, Ac స్లీపర్ బస్ రూ. 18,500/- @ 9676637578. NT-329241

**LOANS**

★Mortgage, Housing, Personal Loans and Business Loans from 10 Lakhs to 30 Cr. in All National Banks and Private Banks and NBFC's. No. Advances. Cell: 9394671800. NT-329232

**PLOT FOR SALE**

★చౌటుప్పల్‌కి దగ్గరలో విజయవాడ హైవేకి ఆనుకుని ఉన్న DTCP అప్రూవ్డ్ వెంచర్‌లో గజం కే. 9 వేలు మాత్రమే. రోడ్లు, కరెంట్, డ్రైనేజ్, పార్కులు అన్నీ అభివృద్ధి చేసిన ఈ వెంచర్‌లో బ్యాంక్ లోన్ సౌకర్యం కలదు. ఫోన్: 9948047653. NT-329226

★*గజం: 2,499/- రూ.కే విజయవాడ హైవే* నార్కట్‌పల్లి దగ్గర అద్భుతమైన ఫామ్‌ల్యాండ్ వెంచర్‌లో 1210 గజాల ప్లాట్లు కలవు. సంప్ర: 6300892319. NT-331081

**PLOT FOR SALE**

★టూరిజం హబ్! యాదాద్రి జిల్లా, ఆలేరు, కొలనుపాకలో ప్రీమియం ఓపెన్ ప్లాట్స్ అతి తక్కువ ధరలకే కలవు. EMI Option కూడ కలదు. 9550909151. NT-331084

★అతి వేగంగా అభివృద్ధి చెందుతున్న వరంగల్ హైవే AIIMS హాస్పిటల్, బీబీనగర్ రైల్వేస్టేషన్‌కు అతి సమీపంలో HMDA Approved మరియు Farm Plots కలవు. Ph: 9885877877. NT-330671

★చేర్యాలలో ఒక ప్లాట్ 121 Sq.yds. కేవలం 2,42,000/- మాత్రమే. 2 ప్లాట్లు తీసుకోండి -ఒక బైక్ ఉచితంగా పొందండి. ఫర్ సైట్ విజిట్ కాల్: 7702925337, 8919302962. NT-329242

★1200 చ.గ. ప్లాట్స్ (Plots) వరంగల్ హైవే దగ్గర అవుషాపూర్ విలేజ్, ఘట్‌కేసర్ మండలం నందు అమ్మబడును. రూ. 6,000/- చ.గ. ఫోన్: 9959400079. NT-1936

**HMDA PLOTS**

★HMDA, RERA అప్రూవ్డ్ ORR Exit No. 10, బండరావిరాల (తారామతిపేట్) 100 Ft. Road Facingలో Premium Villa Plots, స్పాట్ రిజి॥, బ్యాంక్ లోన్స్. 8464919899. NT-336402

**LAND FOR SALE**

★LAND For SALE: Acres 8-00 Gts. Near Ramky & Signature Villas, Near Tukkuguda. One Kilometre from Saraswathiguda & Facing to Saraswathiguda to Lemur Village Road. Land is Near by proposed 300 Ft. wide GREEN FIELD Road to upcoming 4th City. Ph: 9618537642. NT-330854

★Yeldurthy, 35 Acs. Kuknoorpally Rd., Medak Dist., 72L/Ac., 2 Bores active. M: 8639764813. NT-330853

**FARM LAND**

★Farmland, Medchal 4.5 Acs., Konaipally Vill., 3 Km from Dabilpur NH 44, Bore, Fence, Gated, 1.5 Cr./Ac. M: 8639764813. NT-336401

**FLAT FOR SALE**

★Neredmet Near Ramakrishnapuram MMTS Rly. Stn. 2 & 3 BHK Dlx. Flats Ready to Occupy with Occupancy Certificate. No. GST, Community of 75 Flats. Ph: 9440148865, 9849529518. NT-1962

★Flat for Sale: 700 Sft. Near Sai Baba Temple and Metro Station Dilsukhnagar Lotus Lap Public School. Ph: 9912120235. NT-426

**HOUSE FOR SALE**

★మేడిపల్లి, క్రాంతి కాలనీ, ఉప్పల్, Hyd., G+2 North Face, 153 sq.yds. INDP హౌస్ అమ్మబడును. పార్కింగ్ కలదు. సంప్ర: 9989932424 / 7093121381. NT-329237

**WANTED**

jobs Apply Now!

★HMDA & RERA & అపార్ట్‌మెంట్స్ & ఓపెన్ ప్లాట్స్ సేల్స్ చేయుటకు అనుభవం కలిగిన SMMS / AGMS / DGMS / GMS కావలెను. 7981217883. NT-329224

★ప్రముఖ కంపెనీలో పని చేయుటకు "సేల్స్ మేనేజర్లు" మరియు "Accountants" (అకౌంటెంట్లు) కావలెను. Qualification: Degree / MBA, Salary: 20,000 + Incentives + Petrol Allowance. Contact: 8096403602. NT-330861

★హైదరాబాద్‌లో ఇంట్లో ఉండి, ఇంటి పనులు చూసుకొనుటకు ఏ బాదరబందీ లేని 40 Yrs. లోపు ఒంటరి మహిళ కావలెను. నో బ్రోకర్స్. Ph: 7382298626. NT-PB

**WANTED TEACHERS**

★Wanted Immediately Principal & Teachers for Primary (English, Hindi, Evs), Higher Class (Social, Bio-Science) @ Flower Buds High School, Indira Nagar, Military Dairy Farm Road, Thirumalagherry, Sec-bad. Ph: 8106866879, 7793917447. NT-329243

**TEACHER RECRUITMENT**

★VERITAS SAINIK SCHOOL, Hyderabad Teacher Recruitment (2025-2026), Required (For All Subjects): Mother Teachers (Pre-Primary), Primary Teachers, Trained Graduate Teachers, Post Graduate Teachers. Subjects: English, Telugu, Hindi, Mathematics, Abacus, Science, Social Science, Computer Science, GK, Dance, Art & Craft, Library, PET (Physical Educator): Cricket, Football, Eligibility: NTT/ Montessori/D.Ed./B.Ed./TPT/ HPT/ B.Li.Sc/B.P.Ed/M.P.Ed; TET/CTET Qualified; CBSE Experience; Sainik School Experience (Preferred). Send CV: hrvsshyd@gmail.com; Cell: +91 9281451379. Refer www.veritassainikschool.com NT-MBNR

**INSURANCE**

★స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్‌లో కొత్త పాలసీ కోసం ఫోన్ చేయండి లేదా ఏజెంట్‌గా చేరడానికి సంప్రదించండి. ఫోన్: 9000543747. NT-330862

**LINK DOCUMENTS LOST**

I, B.V.Rama Rao (85 years old), S/o. Sri B. Govind Rao, am owner of Flat No.312, Krishe Meadows, Srinagar Colony, Hyderabad. I have lost, while travelling, the following link Documents pertaining to the purchase of my aforementioned flat. 1. Document No. 5463/2006, Book No.1, dt.4/11/2006 in the office of the Sub Registrar, Banjara Hills, Hyderabad. 2. GPA Document executed by Dr. Neeraja Kikkari in favour of Phani Raj K.S. Doc.No. 82/2019, Book NO.(4) dt 16/7/2009 Any one who has come across those documents may kindly call me on 9848444517 or send to Mr. Arvind Kumar, Mgr, Krishe Meadows Association. B.V.Rama Rao

**CHANGE OF NAME**

★I, KANNOJU PRABHAKAR, S/o. Kannoju Narayana, R/o. H.No. 5-10-190, Sri Surya Residency, Kakaguda, Karkhana, Sec-Bad. Changed My Name from KANNOJU PRABHAKAR to KANNOJU PRABHAKARA CHARY for all purposes. NT-00280

★I, ANKARLA ANITHA, Employed as Office Subordinate at GHS Raj Bhavan School, Education Department of Telangana, Hyderabad, have Changed My Name from GODHULA ANITHA to ANKARLA ANITHA for all purpose. NT-336410

**LOST**

★I, MUKKAVILLI SRINIVASA RAO, S/o. Late Mukkavilli Narasimha Murthy, Flat No. 119, Concrete Melody Apartments, Friends Colony, Chandanagar, Hyderabad-500 050, T.S. I Lost My Sale Deed No. 15568/2022, SRO Farooqnagar, while travelling from Home to Chandanagar Bus Stop. If anybody found, pls. Call: 9642068283. NT-336267

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) ప్రతి అదనపు లైనుకు రూ.75/-

పూర్తి వివరాలకు: 'నమస్తే తెలంగాణ' ప్రధాన కార్యాలయం, #8-2-603, 1/7, 8 & 9, Krishnapuram, Rd. No.10, Banjara Hills, Hyderabad-34. Cell: 9848077857

దిల్‌సుఖ్‌నగర్ : 9182777805
మల్కాజ్‌గిరి, E.C.I.L : 9182777125
ఉప్పల్, తార్నాక : 9182777209
L.B.నగర్, వనస్థలిపురం : 9182777808
అమీర్‌పేట్, మెహిదీపట్నం : 9182777126
B.N.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ : 9182777204
కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205